క్లుప్తంగా

వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు వెనక్కితీసుకోవాలి



నిరసన తెలుపుతున్న ముస్లింలు

రాయదుర్గంటౌన్: ఆలియా ముస్లిం పర్సనల్ లా బోర్డు (ఏఐఎంపీఎల్‌బీ) ఇచ్చిన పిలుపు మేరకు ఈదుల్ ఫిత్ర్ నమాజ్ అనంతరం పట్టణంలోని బళ్లారి రోడ్డు ఈద్గా మైదానంలో సోమవారం వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ ముస్లింలు నిరసన తెలిపారు. సవరణ బిల్లును కేంద్రం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఛాయాపురం రంగన్న వర్ధంతి



ఛాయాపురంలో రంగన్న స్మారక స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న కమ్యూనిస్టు నేతలు

ఉరవకొండ: వజ్రకరూరు మండలం ఛాయాపురంలో రంగన్న వర్ధంతి వేడుకలు సోమవారం నిర్వహించారు. రంగన్న తనయుడు రాజశేఖర్, సీపీఐ నాయకులు రంగన్నకు నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సీనియర్ కమ్యూనిస్టు నాయకులు అశోక్, మాజీ కమ్యూనిస్టు నాయకులు పాటిల్ నిరంజన్ గౌడ్, సీపీఐ నాయకులు గన్నేమల్లేసి, పురడి తిప్పయ్య మాట్లాడారు. ఉరవకొండ సీపీఐ కార్యాలయంలో రంగన్న చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. నాయ కులు చంద్రాయుడు, చక్రధర్, మల్లికార్జున, ఆనంద్‌రాజు, నవీన్‌బాబు, వేణు, సురేష్, రాంచరణ్ పాల్గొన్నారు.

జయరామిరెడ్డి సేవలు మరువలేనివి



జయరామిరెడ్డి దంపతులను సన్మానిస్తున్న అధ్యాపకులు, కళాశాల సిబ్బంది

కళ్యాణదుర్గం రూరల్: ప్రిన్సిపాల్ జయరామిరెడ్డి సేవలు మరువలేనివని అధ్యాపకులు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని ఎస్వీజీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జయరామిరెడ్డి ఉద్యోగ విరమణ చేశారు. అధ్యాపకులు మాట్లాడుతూ జయరామిరెడ్డి ప్రిన్సిపాల్‌గా చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఎస్ఎస్‌బీఎన్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ ప్రభాకర్, మాజీ ప్రిన్సిపాల్ జనార్దన్ రెడ్డి, అనంతరెడ్డి, అధ్యాపకులు శైలజారాణి, శేషయ్య, పీఆర్‌ఓ శ్రీధర్, నాగిరెడ్డి, జోత్స్న, కవిత విద్యార్థులు పాల్గొన్నారు.

బసవేశ్వర జయంతి అధికారికంగా నిర్వహించాలి



నాగరాజు స్వామిని సత్కరిస్తున్న దృశ్యం

ఉరవకొండ:బసవేశ్వరస్వామి జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని గవిమఠం ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవ రాజేంద్ర స్వామి కోరారు. సోమవారం స్థానిక వీరశైవ కళ్యాణ మంటపంలో ఇటీవల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ చేతుల మీదుగా ఉగాది ఉత్సవాల్లో భాగంగా ఉత్తమ అర్చకులుగా పురస్కారం అందుకున్న నాగరాజు స్వామిని వీరశైవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఉత్తరాధికారి మాట్లాడుతూ జరుట్ల రామలింగేశ్వరస్వామి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజు స్వామికి ఉత్తమ పురస్కారం గొప్ప విషయమన్నారు. వీరశైవ సంక్షేమం సమాజం నాయకులు పాటిల్ నిరంజన్‌గౌడ్, చంద్రిక మల్లి, పాటిల్ నాగన్నగౌడ్, గంగవరం ప్రసాద్, దుద్దేకుంట భాస్కర్‌రెడ్డి, సత్యనారాయణ, బొజ్జన్న, టీచర్ లోకేష్, వెలిగొండ గంగాధర్, దేశాయి వీరేష్, మోపిడి చంద్రమౌళి పాల్గొన్నారు.

ఉత్సాహంగా రాతిదూలం లాగుడు పోటీలు



రాతిదూలాన్ని లాగుతున్న ఎద్దులు

కణేకల్లు: గరుడచేడులో ఉగాది పండుగ సందర్భంగా రాతిదూలం లాగుడు పోటీలు సోమవారం నిర్వహించారు. రంగాపురం అనిల్‌కు చెందిన ఎద్దులు ప్రథమ బహుమతి రూ.15వేలు గెలుపొందాయి. బి.నాగేంద్రకు రెండో బహుమతి రూ.8వేలు, దాసరి వెంకటేశులకు తృతీయ బహుమతి రూ.5వేలు గెలుపొందాయి. వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి రూ.10 వేలు, వైస్ సర్పంచు బసవరాజు రూ.5వేలు, వెంకటేశులు రూ.5వేలు, గ్రామపెద్దల సహకారంతో బహుమతులను అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ వంద్రయ్య, గరుడచేడు సర్పంచు వన్నూరుస్వామి తదితరులు పాల్గొన్నారు.



ఉరవకొండ ఈద్గా మైదానంలో ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లింలు



కంబదూరు: రంజాన్ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపీ తలారి రంగయ్య



కళ్యాణదుర్గంలో సామూహిక ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లింలు



ఉరవకొండలో ఆలింగనం చేసుకొని ఈద్ ముబారక్ తెలుపుకుంటున్న చిన్నారులు

భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

- ప్రత్యేక నమాజ్‌తో ఈద్గాలకు పోటెత్తిన ముస్లింలు
- ఈద్గాల్లో శుభాకాంక్షలు తెలిపిన వైఎస్సార్ సీపీ నేతలు, కౌన్సిలర్లు

రాయదుర్గంటౌన్: రాయదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా రంజాన్ వేడుకలను ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. సోమవారం పట్టణంలోని మూడు ఈద్గా మైదానాలతోపాటు బళ్లారి రోడ్డులోని దర్గా మసీదులో ఈదుల్ ఉల్ ఫితర్ ప్రత్యేక నమాజ్‌ను ముస్లింలు ఆచరించారు. ఉదయమే ఈద్గా మైదానాలకు సామూహిక ఈద్ నమాజ్ కోసం ముస్లింలు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. బళ్లారి రోడ్డు ఈద్గా మైదానంలో ప్రభుత్వ ఖాజీ సైపుల్లా, కణేకల్లు రోడ్డు ఈద్గా మైదానంలో ప్రభుత్వ ఖాజీ అతావుర్ రెహమాన్ ఆధ్వర్యంలో సామూహిక ప్రార్థనలు జరిగాయి. అర్బన్ సీఐ జయానాయక్ ఆధ్వర్యంలో భద్రత కల్పించారు.

శుభాకాంక్షలు తెలిపిన వైఎస్సార్‌సీపీ నేతలు..

కణేకల్లు రోడ్డు ఈద్గా మైదానం, బళ్లారి రోడ్డు ఈద్గా మైదానాల్లో జరిగిన రంజాన్ వేడుకలకు వైఎస్సార్‌సీపీ నియోజకవర్గం యువనేత మెట్టు విశ్వనాథరెడ్డి, రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొరాళ్ల శివకుమార్, పట్టణ కన్వీనర్ మేకల శ్రీనివాసులు, కౌన్సిలర్లు హాజరై ముస్లింలకు ఈద్ ముబారక్ తెలిపారు. కోఆప్షన్ సభ్యుడు దిలావర్‌బాషా, కౌన్సిలర్లు పొరాళ్ల గోవిందరాజులు, శివపుత్ర, యువజన విభాగం పట్టణాధ్యక్షుడు అరవింద్‌బాబు, వైఎస్సార్ సీపీ వార్డు ఇన్‌చార్జ్‌లు నిజాముద్దీన్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: మండలంలోని ఉద్దేహాళ్, బొమ్మనహాళ్, దర్గాహొన్నూరు, ఉంతకల్లు, కల్లుహోళ, నేమకల్లు,



కణేకల్లులోని ఈద్గా మైదానంలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

గోనేహాళ్, శ్రీధరఘట్ట, గోవిందవాడ, బొల్లనగుడ్డం తదితర గ్రామాల్లో ముస్లింలు సోమవారం సామూహిక ప్రార్థనలు చేశారు.

రాయదుర్గంటౌన్:వైఎస్సార్ సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి క్యాంపు కార్యాలయంలో సోమవారం సాయంత్రం మైనార్టీ యూత్ ఆధ్వర్యంలో రంజాన్ సంబరాలు జరుపుకున్నారు. మెట్టు విశ్వనాథరెడ్డిని మైనార్టీ యూత్ సభ్యులు ఇర్షాద్, ఖాజీ, బాష, జమీల్, ముజక్కీర్, హబీబ్ కలిసి సన్మానించారు.

ఉరవకొండ: నెల రోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం ముస్లింలు జరుపుకునే రంజాన్ (ఈదుల్ ఫితర్) వేడుకలు సోమవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం 8.30 గంటలకు ఉరవకొండ ఈద్గా మైదానంలో ఈదుల్ ఫితర్ ప్రత్యేక ప్రార్థనలు ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ ఖ్వాజీ యూనుస్ ఆధ్వర్యంలో వేలాదిగా ముస్లింలు సామూహిక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఉరవకొండ పీజీఎస్ సప్లయర్స్ పీజీఎస్ మహబూబ్‌బాషా ఆధ్వర్యంలో ఉరవకొండ ఈద్గా మైదానం వద్ద చల్లని మజ్జిగ పంపిణీ చేశారు. ముస్లింలకు మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వై.మధుసూదన్‌రెడ్డి, యువనేత



రాయదుర్గంలో కుత్బా ప్రసంగం చేస్తున్న ప్రభుత్వ ఖాజీ మహమ్మద్ సైపుల్లా

వై.ప్రణయ్‌రెడ్డి, వై.భీమిరెడ్డి, రాఘవేంద్ర చారిటుబుల్ ట్రస్టు అధినేత నర్రా కేశన్న తదితరులు ఈదుల్ ఫితర్ శుభాకాంక్షలు తెలుపుతూ పంపిన ప్రకటనలను ప్రభుత్వ ఖ్వాజీ చదివి వినిపించాచారు.

కూడేరు: కూడేరు మండల వ్యాప్తంగా ముస్లింలు సోమవారం రంజాన్ వేడుకలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మసీదులో ప్రార్థనల అనంతరం ఈద్గా మైదానికి వెళ్లి సామూహిక ప్రార్థనలు చేశారు.

కళ్యాణదుర్గం రూరల్: నియోజకవర్గ వ్యాప్తంగా ముస్లింలు సోమవారం రంజాన్ వేడుకలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. కళ్యాణదుర్గంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

కణేకల్లు: కణేకల్లులో సోమవారం రంజాన్ (ఈదుల్ ఫితర్) పండుగను ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మౌలానా మక్సూద్ ఆలమ్ రంజాన్ పండుగ ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం 9.30 గంటలకు సామూహిక నమాజ్, దువా జరిగింది. దువా తర్వాత ఒకరినొకరు ఆలింగనం చేసుకొని ఈద్ ముబారక్ చెప్పుకున్నారు. ఏఎస్ఐ ఈశ్వరయ్య ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

గుమ్మఘట్ట: మండలంలోని కలుగోడు, నేత్రపల్లి,



కూడేరు ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

బేలోడు, తాళ్లకెర, గుమ్మఘట్ట, బీటీపీ, గోనబావి,గలగల తదితర గ్రామాల్లో రంజాన్ వేడుకలు సోమవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈద్గాలకు వెళ్లి సామూహికంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

కంబదూరు: మండల వ్యాప్తంగా ముస్లింలు సోమవారం భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు జరుపుకున్నారు. స్థానిక పోలీసు స్టేషన్ వద్ద ఉన్న ఈద్గా వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం నిరుపేదలకు దాన ధర్మాలు చేశారు. కంబదూరులో జరిగిన రంజాన్ వేడుకల్లో మాజీ ఎంపీ, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

బెళుగుప్ప: బెళుగుప్ప, గంగవరం, గుండ్లపల్లి, వెంకటాద్రిపల్లి తదితర గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు జరిపారు. గంగవరంలో వైఎస్సార్‌సీపీ మండల మైనార్టీ విభాగం అధ్యక్షులు చిన్న మస్తాన్, కార్యదర్శి జలీల్ శుభాకాంక్షలు తెలియజేశారు.

కుందుర్పి: మండల వ్యాప్తంగా ముస్లింలు ఆయా గ్రామాల్లోని ఈద్గాల వద్ద సోమవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కుందుర్పి, అప్పిలేపల్లి, తెనగల్లు, ఎనుములదొడ్డి, జంబుగుంపల, నిజవల్లి, ఎర్రగుంటలో రంజాన్ వేడుకలు నిర్వహించారు.



గంగవరంలో రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఎనుములదొడ్డిలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



కంబదూరు: ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



ఉంతకల్లులో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



ముస్లింలకు మజ్జిగ అందిస్తున్న నిర్వాహకులు



బెళుగుప్పలో సామూహిక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



రాయదుర్గంలోని బళ్లారి రోడ్డు ఈద్గాలో సామూహిక దువా పటిస్తున్న ముస్లింలు



తాళ్లకెర ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



రాయదుర్గంలో ఈద్గా వద్ద శుభాకాంక్షలు తెలుపుతున్న మెట్టు విశ్వ

వైభవంగా లక్ష్మీ నరసింహస్వామి శ్రీహరి ముడి

రాయదుర్గంటౌన్: మల్లాపురంలోని విప్రమలై లక్ష్మీ నరసింహస్వామి శ్రీహరిముడి కార్యక్రమాన్ని సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పట్టణంలోని ప్రసన్న వేంకటరమణస్వామి ఆలయంలో మాలధారులు 48 రోజుల దీక్ష విరమణలో భాగంగా శ్రీహరి ముడి కార్యక్రమం నరసింహస్వామి అలయ కమిటీ గౌరవాధ్యక్షుడు రామ్మూర్తి స్వామిజీ ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ యువ నేత మెట్టు విశ్వనాథరెడ్డి, రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొరాళ్ల శివకుమార్, పట్టణ కన్వీనర్ మేకల శ్రీనివాసులు, కౌన్సిలర్ పొరాళ్ల గోవిందరాజులు, ఆలయ కమిటీ అధ్యక్షుడు బీఎస్ తిప్పేస్వామి, ఉపాధ్యక్షులు



శ్రీహరి ముడితో పాదయాత్రగా వెళ్తున్న మాలధారులు, హాజరైన మెట్టు విశ్వనాథరెడ్డి, ఉపేంద్రరెడ్డి తదితరులు

ధర్మన్న, సత్యనారాయణ, గురు రాఘవేంద్ర, కమలాక్షుడు, గురునాథరెడ్డి, రామిరెడ్డి, నరసింహులు పాల్గొన్నారు.

పుర్ణానంద స్వామి ఆరాధన

ఉరవకొండ: స్థానిక రేణుమాకుపల్లి రహదారిలో వెలసిన భవనేశ్వరీ ఆలయంలో సోమవారం పుర్ణానంద స్వామి వారి ఆరాధనోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామి మూలవిరాట్‌కు అభిషేకాలు, పూజలు చేశారు. అనంతరం స్వామికి క్షీరాభిషేకం చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ గవ్వల సోమశేఖర్, సభ్యులు రమేష్, బసవరాజు, వేణు, దాస నాగభూషణ్, దాస



పుర్ణానంద స్వామికి పూజలు చేస్తున్న దృశ్యం

రాఘవేంద్ర ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

3 నుంచి పంట రుణాల రెన్యూవల్

కూడేరు: స్థానిక ఏపీజీబీలో ఈనెల 3 నుంచి మేనెల 5 వరకు పంట రుణాల రెన్యూవల్ చేయనున్నట్లు మేనేజర్ రవికుమార్ తెలిపారు. సోమవారం ఆయన క్రాప్‌లోన్ల రెన్యూవల్ షెడ్యూల్ వివరాలు విడుదల చేశారు. 3,4 తేదీల్లో అంతరగంగ, 7,8న అరవకూరు, 10,11న ఇప్పేరు, 15,16 కడదరకుంట, 17,19న కమ్మూరు, 21,22న కరుట్లపల్లి, 24, 25న కూడేరు, 29,30న ముద్దలాపురం, మేనెల 2,3న పి.నాగిరెడ్డిపల్లి, 5న సింగంపల్లికి చెందిన రైతులకు రెన్యూవల్ చేస్తామన్నారు.

మారెమ్మ ఆలయంలో చోరీ

బెళుగుప్ప: గంగవరంలోని మారెమ్మ ఆలయంలో ఆదివారం రాత్రి చోరీ జరిగింది. ఆలయంలోకి దుండగులు ప్రవేశించి, హుండీని ధ్వంసం చేశారు. అందులోని నగదు, అమ్మవారి వెండి కవచం, బంగారు తాళిబొట్టు తీసుకెళ్లారు. గ్రామస్తులకు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కూడేరు: మండల కేంద్రానికి చెందిన మారెన్న అనే వ్యక్తి అనంతపురం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందాడు. మారెన్న గత నెల 26న ఉరివేసుకొని ఆత్మహత్యాయత్నం చేశాడు. మారెన్న భార్య కుంటెమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

ముగ్గురికి తీవ్ర గాయాలు

బెళుగుప్ప: దుద్దేకుంట సమీపంలో సోమవారం ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. రామసాగరానికి చెందిన బొజ్జప్ప దుద్దేకుంట నుంచి వెళ్తూ అంకంపల్లికి చెందిన శ్రీకాంత్ ద్విచక్రవాహనాన్ని ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో శ్రీకాంత్, అతని భార్య, కుమారుడు గాయపడ్డారు. గాయపడిన వారిని కళ్యాణదుర్గం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

సంక్షిప్త సమాచారం

నేటి నుంచి రస సిద్దేశ్వరస్వామి ఉత్సవాలు



ప్రత్యేక అలంకరణలో రససిద్దేశ్వర స్వామి

రాయదుర్గం: పట్టణంలోని కొండపై వెలసిన రస సిద్దేశ్వర స్వామి ఉత్సవాలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఉగాది వేడుకల్లో భాగంగా ఏటా ఉత్సవాలు నిర్వహిస్తారు. విశ్వావసు నామ సంవత్సరం చైత్ర శుద్ధ చవితి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక హోమాలు, వివిధ అభిషేకాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. అనంతరం మంగళవారం సాయంత్రం 5 గంటలకు కొండపై వేలాది మంది భక్తుల నడుమ స్వామి ఉత్సవ విగ్రహాన్ని రథంపై ఊరేగించనున్నారు. బుధవారం సాయంత్రం 5 గంటలకు సిడి మాను ఉత్సవం నిర్వహిస్తున్నట్టు అర్చకుడు సిద్ధప్ప తెలిపారు. భక్తులకు అన్నదానం నిర్వహించనున్నారు.

వైఎస్సార్‌సీపీ నాయకుడికి నివాళి

గుమ్మఘట్ట: కలుగోడు గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు చెన్నప్పరెడ్డి(72) సోమవారం మృతి చెందాడు. కలుగోడుకు వైఎస్సార్‌సీపీ నాయకుడు మెట్టు విశ్వనాథరెడ్డి వెళ్లి చెన్నప్పరెడ్డి మృతదేహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ వన్నప్ప, వీరారెడ్డి, నాగేంద్రప్ప, హనుమంతరెడ్డి, సూరయ్య, తప్పడిశివ, ముచ్చర్లపల్లి అంజినప్ప తదితరులు పాల్గొన్నారు.

రథం తయారీకి హిజ్రా విరాళం



రూ.25,116 విరాళం అందిస్తున్న హిజ్రా విష్ణుప్రియ

కూడేరు: స్థానిక జోడు లింగాల సంగమేశ్వర స్వామి నూతన రథం తయారీకి కడదరకుంట హిజ్రా విష్ణుప్రియ, గురువు చంద్రకళ రూ.25116 విరాళాన్ని సోమవారం అందించారు. కూడేరు, ఇతర గ్రామాలకు చెందిన పలువురు దాతలు రూ.2 లక్షల వరకు విరాళాలు అందజేశారు.

వైభవం..సుంకులమ్మ, అక్కమాంబ జాతర



వజ్రకరూరులో నీలగిరిస్వామి ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం



పొట్టిపాడులో సుంకులమ్మ రథోత్సవం



కళ్యాణదుర్గంలో అలంకరణలో అక్కమాంబ దేవి

వజ్రకరూరు:పొట్టిపాడులో సోమవారం సుంకులమ్మ అమ్మవారి రథోత్సవం వైభవంగా జరిగింది. ఉదయం ఆలయంలో గణపతి పూజ, పంచామృత అభిషేకం, కలశ స్థాపన, రథ హోమం, బలి పూర్ణాహుతి తదితర పూజలు జరిగాయి. మధ్యాహ్నం మడుగుతేరు వైభవంగా జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవ విగ్రహాలను ఆలయం నుంచి ఊరేగింపుగా తీసుకొచ్చి రథంపై ఉంచారు. అనంతరం సుంకులమ్మ రథాన్ని రాములమ్మ ఆలయం వరకు లాగి తిరిగి యథాస్థానానికి చేర్చారు. ఆలయ ఈఓ అంగదాల కృష్ణయ్య, అర్చకులు మనోహర్, గ్రామపెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వజ్రకరూరు: మండల కేంద్రంలో నీలగిరిస్వామి, కుమ్మగొండ ఆసుబండయ్య స్వామివార్ల ఊరేగింపు వైభవంగా జరిగింది. నీలగిరిస్వామి స్వామి గత నెల 26న ఆలయం నుంచి వేటకు బయల్దేరి వెళ్లి ఆదివారం రాత్రి తిరిగి వజ్రకరూరుకు చేరుకున్నారు. అనంతరం నీలగిరిస్వామి, కుమ్మగొండ ఆసుబండయ్య స్వామి ఊరేగింపు కార్యక్రమం సోమవారం ఉదయం వరకు జరిగింది. వజ్రకరూరుతో పాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున చేరుకొని స్వామిని దర్శించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

పంటలు ఆశాజనకం

వజ్రకరూరు: ఈ విశ్వావసు నామ సంవత్సరం పంటలు ఆశాజనకంగా పండుతాయని వేదపండితుడు శేషుస్వామి తెలిపారు. సోమవారం సాయంత్రం మండల కేంద్రంలోని బలిజవీధిలో విశ్వావసునామ సంవత్సరం పంచాంగాన్ని వేదపండితులు చదివి వినిపించారు. శేషుస్వామి మాట్లాడుతూ రానున్న ఖరీఫ్, రబీ సీజన్లలో ఎర్రనేలల్లో ఎర్రధాన్యాలు కందులు, శనిగలు,గోధుమలు, మిర్చి, జొన్నలు, సజ్జలు పంటలు ఆశాజనకంగా పండుతాయన్నారు. వర్షాలు మధ్యస్థంగా కురుస్తాయన్నారు.

కనుల పండువగా అక్కమాంబ జాతర

కళ్యాణదుర్గం రూరల్: పట్టణం సమీపంలోని ప్రసిద్ధి చెందిన అక్కమాంబ ఆలయంలో జాతర వైభవంగా జరిగింది. సోమవారం ఉదయం నుంచి భక్తులు అమ్మవారి దర్శనం కోసం పోటెత్తారు. పట్టణంలోని భక్తులేకాకుండా చుట్టుపక్కల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి బోనాలు (రాగి కడువలు) ఎత్తుకొని అమ్మవారికి సమర్పించారు. భక్తుల కోసం జీకే కృష్ణమూర్తి ఉచిత అన్నదానం చేశారు.

నేత్ర పర్వంగా అక్కమాంబ జాతర

కుందుర్పి: బెస్తరపల్లి గ్రామంలో సోమవారం గ్రామ దేవత అక్కమాంబ జాతర ఘనంగా జరిగింది. అమ్మవారి ఆలయంలో అభిషేకం, అంకురార్పణ, సాయంత్రం భక్తులు బోనాలతో ఆలయానికి వెళ్లి పూజలు చేశారు.

మంజునాథస్వామికి అన్నాభిషేకం

బెళుగుప్ప: మండల కేంద్రంలోని మంజునాథస్వామి ఆలయంలో సోమవారం రాత్రి అన్నంతో అభిషేకం నిర్వహించారు. ఉగాది పండుగను పురస్కరించుకొని అన్నాభిషేకం చేశారు.

వీహెచ్‌పీఎస్ నాయకుడికి సన్మానం



పెద్దన్నను సన్మానిస్తున్న నాయకులు

కూడేరు: వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్నను దళిత, ప్రజాసంఘాల నాయకులు సోమవారం సన్మానించారు. పెద్దన్న తమిళనాడులోని ఆసియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందిన విషయం విదితమే. ఎమ్మార్పీఎస్ నాయకులు రాజు, సూర్యనారాయణ, ఈశ్వరయ్య,అంజనేయులు, ఆదినారాయణ , వెంకటరాముడు, వీహెచ్‌పీఎస్ నాయకుడు శ్రీరాములు, ప్రజా సంఘాల నేతలు రమణ, వన్నూరప్ప పాల్గొన్నారు.